ప్రజాశక్తి
సోమవారం 29 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కొత్త కోడూరు సముద్రతీ రం ఆదివారం జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా ఎస్ఐ జంపాని కుమార్ తీరం వెంబడి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు ప్రజల రాకపోకలు సాగాయి. కుటుం బాల సమేతంగా కదలి వచ్చి తీరం వెంబడి సందడి చేశారు. యువత ఆటపాటలతో సందడి చేసిం ది. సముద్రంలో లోతుకు వెళ్లకుండా విజిల్స్ వేస్తూ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు.

'సోమశిల'కు శ్రీశైలం నీరే ఆధారం..!

నీటి విడుదల కోసం రైతాంగం ఎదురుచూపులు..

ప్రతినిధి :సోమశిల ప్రాజెక్టు అడుగంటింది.. వర్షాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో సోమశిల ప్రాజెక్టులో ప్రస్తుతం నీరు డెడ్ స్టోరేజీకి పడిపోయింది. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో జిల్లాలో వచ్చే వర్షాలు, వరదలతోనే ప్రాజెక్టులోకి నీరు వచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. దాదాపు 850 అడుగుల నీటిమట్టం చేరకుంది. రేపు శ్రీశైలం గేట్లను ఎత్తనున్నారు. సోమశిలకు మళ్లించాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు ఇప్పటికే అధికారులను కోరారు. ప్రతి ఏడాది అక్టోబర్, నవంబర్ మాసానికి శ్రీశైలం వరద నీటితో సోమశిల నిండు కుండలా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం నీటిని సోమశిలకు మళ్లించి ఇక్కడి ప్రజల అవసరాలను తీర్చాల్సిన అవసరముంది.

ప్రజాశక్తి -నెల్లూరు : సోమశిల ప్రాజెక్టులో నీరు అడుగంటింది. ప్రస్తుతం శ్రీశైలంలోకి చేరుకున్న వరదనీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు అందించాల్సి ఉంది. ప్రతి ఏడాది శ్రీశైలం వరద నీటి ద్వారానే సోమశిల పూర్తిగా నిండుతోంది. సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు.. నెల్లూరు జిల్లాకు సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాల్లో భారీ వర్షాలు పడతాయి. అంతకుముందే కర్ణాటక, మహారాష్ట్రలలో కురిసే భారీ వర్షాలకు శ్రీశైలం పూర్తిగా నిండుతోంది. నీటి మట్టం పూర్తయిన తర్వాత గేట్లు తీసి కిందకు విడుదల చేస్తారు. ఇదే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు నీటిని అందించేవారు. ప్రతి రోజూ కాలువ ద్వారా వచ్చే నీటిని సోమశిల డ్యామ్‌ను నింపేవారు. ఆ తర్వాత వచ్చే వర్షాలు, వరదలకు డ్యామ్ పూర్తిగా నిండిన తర్వాత 78 టిఎంసిల నీరు స్టోరేజీ చేసి మిగిలిన నీటిని కిందకు విడుదల చేస్తారు. కనుపూరు కాలువ, కావలి, ఉత్తర, దక్షిణ కాలువలు, పెన్నాకు నీరు విడుదల చేసేవారు. ఇటీవల ప్రారంభమైన సంగం, నెల్లూరు బ్యారేజీల వద్ద నీటిని స్టోరేజీ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నీటి ఆధారంగా ఐఎబిలో అతి తక్కువ పారుదలకు మాత్రమే నీటిని అందిస్తామని తీర్మానించారు. భవిష్యత్తులో రానున్న వరదలు, వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు నీటి లెక్కలను తయారు చేశారు. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లా ప్రజల నీటి అవసరాలను గుర్తించి శ్రీశైలం నుంచి నీటిని అందించాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారికంగా శ్రీశైలం నుంచి సోమశిలకు నీటిని విడుదల చేస్తుండగా, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణా, ఎపి రాష్ట్రాలకు శ్రీశైలం డ్యామ్‌పై అధికారం ఉండటంతో కొన్ని అడ్డంకులు ఏర్పడ్డాయి. కిందకు నీరు వృథాగా వదలకుండా సోమశిలకు నీటిని విడుదల చేస్తే రాయలసీమతోపాటు నెల్లూరు జిల్లా నీటి అవసరాలు తీరుతాయి. కండలేరు, జలాశయంలోనూ, నీటి నిల్వలు పడిపోయాయి. నీటి సామర్థ్యం 68 టిఎంసిలు కాగా, అతి తక్కువ నిల్వలు ఉన్నాయి. శ్రీశైలం నుంచి సోమశిలకు నీరు వస్తే అక్కడి నుంచి తెలుగు గంగ ద్వారా కండలేరు నింపుకుని అక్కడి నుంచి చెన్నయ్‌కి తాగునీరు ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు శ్రీశైలం జలాలలను సోమశిలకు తెప్పించాల్సిన అవసరముంది.

నీటి విడుదల కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి

గత సంవత్సరం ఇదే సీజన్లో సోమశిల లో 60 టిఎంసీల నీరు ఉంది.. నేడు కేవలం 10 టిఎంసిలు మాత్రమే ఉంఇ. జిల్లా అధికారులు, జిల్లా ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి నీటి విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. తక్షణమే నీటిని విడుదల చేస్తే ఉమ్మడి జిల్లా మొత్తం రైతులు నార్లు పోసుకునే అవకాశముంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

చంద్ర రాజగోపాల్, ఎపి రైతు సంఘం సీనియర్ నేత

'సోమశిల'కు 10 టిఎంసిల నీరు విడుదల చేయాలి

జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి - రైతు సంఘాలు డిమాండ్

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి-నెల్లూరు : కృష్ణానది పరివాహక ప్రాంతమైన మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంటున్న నేపథ్యంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి సోమశిల ప్రాజెక్టుకు 10 టిఎంసిల నీటిని ఇరిగేషన్ శాఖ అధికారులు విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాల యంలో ఎపి రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా వరద నీరు రోజుకి మూడు లక్షల నుంచి నాలుగు లక్షల క్యూసెక్కులమేరా నీరు వచ్చి శ్రీశైలం డ్యామ్‌కు చేరుతుందందన్నారు. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టులో నీరు పూర్తి సామర్థ్యం చేరుకునే దశకు వచ్చిందన్నారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ లెవలు 865 అడుగుల ఎత్తున నీరు ఉందని, నీటిని వృథాగా వదిలి వేయకుండా జిల్లా రైతాంగం పంట సాగుబడి చేసుకొనేందుకు అవసరమైన నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి సోమశిల ప్రాజెక్టుకు 10 టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సోమశిల ప్రాజెక్టులో 9.5 టిఎంసిలు, కండలేరులో 6.5 టిఎంసిలు అంటే డెడ్‌స్టోరేజీకి పోను జిల్లా ప్రజానీకానికి తాగునీటి అవసరాలకు సరిపోతాయన్నారు. ప్రభుత్వం జిల్లా రైతుల, ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పది టిఎంసీలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేస్తే ఉమ్మడి జిల్లా మొత్తం రైతులు నార్లు పోసు కునేందుకు, ప్రజల దాహార్తికి సద్వినియోగం అవుతుందన్నారు. అక్టోబర్; నవంబర్‌లో రాయలసీమ నెల్లూరు ప్రాం తంలో కురిసే వర్షాలకి సోమశిల కండలేరు నిండే అవకాశం ఉన్నందున, అప్పుడు ఈ పది టిఎంసిలను తిరిగి చెన్నయ్‌కి విడుదల చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్లో సోమశిల లో 60 టిఎంసీల నీరు ఉండగా నేడు కేవలం 10 టిఎంసిలు మాత్రమే ఉందని, జిల్లా అధికారులు, జిల్లా ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి నీటి విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు, కార్యదర్శి మూలివెంగయ్య ,బుజ్జయ్య పాల్గొన్నారు.

కందుకూరులో నీటి కష్టాలు ..!

మరమ్మతుల పేరుతో నీటి సరఫరాలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ ప్రజలు తాగునీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రక్షిత మంచినీటి పథకం ఫిల్టర్ బెడ్లు మార్పు చేసేందుకు కొద్దిరోజుల పాటు నీటి సరఫరా అరకొరగా జరుగుతుందని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. సుమారు పది రోజుల లోపల ఫిల్టర్ బెడ్లు మార్చి నీటి సరఫరా యథావిధిగా జరిగే విధంగా చూస్తామని ప్రకటించారు. దాదాపు రెండు వారాలు కావస్తున్న నీటి సరఫరా పూర్తిస్థాయిలో చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. కందుకూరు పట్టణ ప్రజలు తాగునీటి అవసరాలను కేవలం రామతీర్థం రక్షిత మంచినీటి పథకం పైనే ఆధారపడి ఉన్నారు. పట్టణంలో బావులు, బోర్లు దాదాపు లేవు. రక్షిత మంచినీటి పథకం నీరు ప్రతిరోజు సరఫరా చేయడంతో బావులు బోర్లను ప్రజలు పూర్తిగా వదిలేశాఉ. గడిచిన 15 రోజులుగా రక్షిత నీటి పథకం నీరు సరఫరా చేయకపోవడంతో ప్రజల పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మున్సిపల్ అధికారులు తలుచుకుంటే వారం రోజులు లోపలే ఫిల్టర్ బెడ్లు మార్చి యధావిధిగా నీటి సరఫరా చేసే అవకాశం ఉంది. అధికారులు ప్రజల బాధలను పట్టించుకోకుండా పనులు నింపాదిగా చేయడం వల్లనే ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. రిపేర్ పనులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత నీరు సక్రమంగా సరఫరా కావడం లేదనే విమర్శలు నుంచి వినిపిస్తున్నాయి. ప్రజల బాధలను అర్థం చేసుకుని వెంటనే ప్రతిరోజు నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బెల్లం రామ్మోహన్‌లాల్ అధికారులను కోరారు.



ఎఎన్ఎంలను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సెకండ్ ఎఎన్ఎం లుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కమిటీ కషి చేస్తుందని ఎపిజిఈఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎపిజిఈఎ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్సులు సుధాక రరెడ్డి, రాంప్రసాద్‌ల నేతత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సెకండ్ ఎఎన్ఎంల ప్రధాన సమస్యలైన రెగ్యూలరైజేషన్, అదనపు సిఎల్‌ల మంజూరు, యూనిఫామ్ భత్యం, ఈ హెచ్ ఎస్ కార్డుల మంజూరు, పని ఒత్తిడి తదితర సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఎపిజిఈఎ జిల్లా అధ్యక్షులు సుధాకర రెడ్డి , సెకండ్ ఏఎన్ ఎం లో నాయకులు దేవకి, నీరజ, ఉమ, ఇందిర, మాధవి, హేమలత, కీర్తి, సుప్రజ, రాజీ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -వెంకటాచలం : వెంకటాచలంలోని సర్వేపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న చర్చిలో ఆదివారం నైనా ఫౌండేషన్ ద్వారా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నైనా ఫౌండేషన్ అధ్యక్షురాలు ్ర సుహాసిని మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా అనేక గ్రామాల్లో వంటసామాగ్రి, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, బట్టలు వంటివి పేదలకు పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపాఉ. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

గ్రామీణ వైద్య సహాయకులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తున్న గ్రామీణ వైద్య సహాయకులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్ఎంపిడబ్ల్యూఎ జిల్లా అధ్యక్షులు కోలా రవీంద్రబాబు, సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ తెలిపారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన బుజబుజ నెల్లూరుకు చెందిన గ్రామీణ వైద్య సహాయకులు షేక్ మస్తాన్ ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. ఆయన కుటుంబానికి రూ. 23, 000 నగదు సాయం అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన మరో వైద్య సహాయకులు గుండే వ్యాధితో చికిత్స పొందుతఎండడంతో ఎంభగవాన్ ను వారు పరామర్శించారు. గ్రామీణ వైద్య సహాయకులు దేవరకొండ శ్రీనివాసులు, రోజారాణి, రాజేశ్వరి, గౌస్ బాషా ఉన్నారు.

పారిశ్రామిక అశాంతి..చిరుద్యోగులపై వేధింపులు..!

నూతన ప్రభుత్వ ధోరణి సరికాదు - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన క్యాదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గట్టిగా నెల రోజులు నిండలేదని, జిల్లాలో పారిశ్రామిక అశాంతి నెలకొందని, చిరు ఉద్యోగులపై వేధింపులు తీవ్రంగా ఉన్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ విమర్శించారు. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాల యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే విమర్శలు చేయడం సరికాదని భావించామని, అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వానికి సంబంధించిన నాయకుల దూకుడు కార్మికులమీద, చిరుద్యోగుల మీద ఎక్కువగా ఉందన్నారు. విధిలేని పరిస్థితిల్లో మాట్లాడాల్సి వస్తుందన్నారు. ఈ నెల 25న తోటపల్లి గూడురు మండలం, వరకవిపూడి, అనంతపురం ప్రాంతాంలో ఉన్న 'వాటర్‌బేస్' రొయ్యల పరిశ్రమలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఉత్తవ్ ఎకుమార్‌రెడ్డి పై దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఆ కంపెనీలో పనిచేసే కార్మికులను తీసుకొచ్చే బస్సును రెండు కి.మీ దూరంలో నిలిపివేసి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది..మీరు ఈ కంపెనీలో పనిచేసేందుకు అంగీకరించేది లేదని, తమకు సంబంధించిన వారు మాత్రమే కార్మికులుగా పనిచేస్తారంటూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. కార్మికులను బెదిరించడమే కాకుండా దౌర్జన్యం చేస్తున్న సమాచారం అందుకున్న జిఎం ఘటనా స్థలానికి వస్తే భౌతిక దాడులకు పాల్పడి భయానక వాతావరణం సృష్టించారన్నారు. ఈ చర్యలు సరికాదని, ప్రస్తుత శాసనసభ్యుడు, మంత్రులను, కలెక్టర్‌ను, ఎస్పిని ప్రశ్నిస్తున్నామన్నారు. కాకర్లవారి పాళెం ప్రాంతంలోని బేవరేజస్ పరిశ్రమలో వందల మంది కార్మికులు పనిచేస్తున్నారని, అయితే అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు తమ పార్టీకి చెందిన వారిని కార్మికులుగా పెట్టుకోవాలని, పరిశ్రమలో మెస్ తమవారే నిర్వహిస్తారని బెదిరింపు చర్యలకు పాల్పడు తున్నారన్నారు. దీంతో ఆ పరిశ్రమల యాజమాన్యం భయాందోళనకు గురవుతుందన్నారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో సెక్యూరిటీ ఏజన్సీల్లో సైతం తమ పార్టీకి చెందిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, అయిల్ ట్యాంకర్లకు సంబంధించిన వ్యవహారంలో సైతం తమ పార్టీకి చెందిన వారి వాహనాలను మాత్రమే అంగీకరించాలంటూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే గత ప్రభుత్వ దోపిడిని అడ్డుకుంటామని, అక్రమాలను అరికడతామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆదే బాటలో టిడిపి ప్రభుత్వం ప్రయనించడం సరికాదన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన ప్రాంతమన్నారు. ఉన్న పరిశ్రమల్లో తమ పార్టీ వారే పనిచేయాలని బెదిరింపు చర్యలకు పాల్పడితే తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటి సిఎం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికులపై వేధింపులను, బెదిరింపులను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వీటన్నింటిపై స్థానిక శాసనసభ్యులు, మంత్రులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రాని పక్షంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు, కె. పెంచలనర్సయ్య, కె.రాజు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులో ఆదివారం శ్రీ కరుణ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు జి కొండయ్య వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ప్రతి చర్చి దగ్గర, దేవాలయం దగ్గర పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

పూజలు నిర్వహిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరిర దంపతులు

ఎంఎల్ఎ 'ఇంటూరి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కందుకూరు

వలేటివారిపాలెం మండలం శాఖవరం , కందుకూరు మండలం మహదేవపురం గ్రామాల్లో శ్రీ అంకమ్మ తల్లి ఆలయాల్లో తిరునాళ్లలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకుల ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరుపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రస్తుతం ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరి చేసి న విషయం తెలిసిందే.. ప్రభుత్వ ఉద్యోగుల హాజరుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టింది. ఈ మే రకు సచివాలయంలో ఉద్యోగులందరి బయోమెట్రిక్ హాజరు తప్పని సరిచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాలు, హెచ్‌డిలు, కలెక్టర్లు, ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన ఉద్యోగుల హాజరు వివరాలను నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రభుత్వం సచివాలయంలో పని చేస్తున్న కార్యదర్శులకు సూచనలు జారీ చేసింది. అయితే బయోమెట్రిక్ హాజరు విధానంపై ప్రభుత్వ ఆదేశాలను కొందరు ఉద్యోగులు బేఖాతర్ చేస్తున్నారు. మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలకు గానూ 16 గ్రామ సచివాల యాలు ఉన్నాయి. వీటిలో సుమారు 50 శాతం మంది పంచాయతీ కార్యదర్శులు బయోమెట్రిక్ హాజరు వేయడం లేదని వి శ్వసనీయ సమాచారం.

ఎఫ్ఆర్‌ఎస్ లకు బయోమెట్రిక్ అ వసరంలేదు :ఎంపిడిఒ

బ యో మె ట్రి క్ విధానాలు రెండు రకాలుగా ఉందని ఎంపిడిఒ బాలాజీ తెలిపారు. వాటిలో ఒకటి బయో మె ట్రిక్ (వేలిముద్ర), మరొకటి ఎఫ్ ఆర్ఎస్ (ముఖచిత్రం). ఎఫ్ఆర్ఎస్ ద్వారా వేసే వారు బయోమెట్రిక్ ద్వారా వేయాల్సిన అవసరం లేదని ఎంపిడిఒ బాలాజీ వివరణ ఇచ్చారు. అయితే నిన్నమొన్నటి వరకు బయోమెట్రిక్ ద్వారా హాజరు వేస్తున్న కార్యదర్శులకు ఎఫ్ఆర్ఎస్ లోకి మారాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో అర్థంగాని అంశమైంది.

గొలగమూడిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వెంకటాచలం: మండలంలోని గొలగమూడిలో పారిశుధ్య పనులు చేపట్టాఉ. గత ఆరు రోజుల కిందట గ్రామానికి చెందిన శివ అనే యువకుడు విషజ్వరం మారినపడి నాలుగు రోజులపాటు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తిరిగి కోలుకున్నాడు. విషయాన్ని స్థానికులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చందమామ రెడ్డి దష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సోమిరెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడారు. దీంతో గత రెండు రోజులుగా గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధికారులు పారిశుధ్య నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. ఆదివారం కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. అవసరం ఉన్న చోట బ్లీచింగ్ చెల్లించారు. ప్రతి ఇంటికి వెళ్లి పారిశుధ్యం పై అవగాహన కల్పించినట్లు పంచాయతీ కార్యదర్శి బాబిరెడ్డి తెలిపారు.

పంట రక్షణ చర్యలపై సూచనలు

ప్రజాశక్తి-మర్రిపాడు : వేరుశనగ సాగు చేస్తున్న ప్రాంతాలలో కుళ్లు, తెగుళ్ల సమస్య ఎక్కువగా ఉంటుందని, అందుకు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్ నాయక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో ప్రధానంగా మొదలు కుళ్లు తెగులు విత్తిన సమయంలో, వేరు కుళ్లు తెగులు విత్తిన 30 రోజులకు, 60 రోజులకు కాండం కుళ్లు తెగులు పంటను ఆశిస్తుందని తెలిపారు. కాండం కుళ్లు తెగులు లక్షణాలు ఆశించిన మొక్కలు ప్రాథమిక దశలో వడలిపోయి పసుపు రంగులోకి మారతాయి. క్రమేణ కొమ్మలు ఎండిపోయి నేలపై భాగాన ఉన్న చెట్టు కొమ్మపై భాగాలపైన తెల్లని బూజు కనిపిస్తుందని తెలిపారు. తెగులు సోకిన చెట్టు దగ్గర మట్టిలో ముదురు గోధుమ రంగులోని శిలీంధ్ర సిద్ధ బీజాలు కనిపిస్తాయన్నారు. తెగులు సోకిన మొక్కలు లాగినప్పుడు నేలపై భాగం మాత్రమే ఊడొచ్చి వేరు వ్యవస్థ నేల లోపలే ఉండిపోతుందన్నారు. తేలికపాటి ఇసుక నేలల్లో ఈ తెగులు కొమ్మలపైనే కాకుండా కాయలు, వేర్లపై కాయల తొడిమెల మీద ఆశించి పంట నష్టాన్ని కలుగజేస్తాయన్నారు. తెగులు సోకడానికి నేలలో ఎక్కువ తేమ శాతం, ఎక్కువ సార్లు నీళ్లు ఇవ్వడం అధిక మోతాదు విత్తన వాడకం వల్ల తెగుళ్ల వ్యాప్తి చెందుతాయని తెలిపారు. తెగుళ్ల నివారణకు వేసవి దుక్కులు వేసుకోవాలన్నారు. ప్రతియేటా అధిక పంట నష్టం జరిగినప్పుడు జొన్న సజ్జ ప్రత్తి పంటలను వేసుకోవాలని, పశువుల ఎరువు, వేప పిండిలో 15 రోజులు మగ్గనిచ్చి విత్తే ముందు వేసుకోవాలన్నారు. పూత సమయంలో ఎకరాకు 200 కేజీల జిప్సం వాడాలని రైతులకు సూచించారు.

గంధమహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి అబ్దుల్ ఖాదర్ ఖాన్ షావలీ దర్గా గంధం మహోత్సవ వాల్ పోస్టర్లను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఉదయగిరి దర్గా కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొని పోస్టర్లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పంచాయతీ బస్టాండ్ సమీపంలో ఉన్న అబ్దుల్ ఖాదర్ ఖాన్ షావలీ ఔలియా వారి 219వ గంధ మహోత్సవానికి ఆహ్వానించామని ప్రతియేటా పాల్గొనడంతో ఉదయగిరి ప్రాంత భక్తులకు యువత అభిమానులలో సందడి వాతావరణం నెలకొల్పుతారని, 3న సాయంత్రం ఆయన పాల్గొంటారన్నారు. అందులోభాగంగా దర్గాను ముస్తాబు చేస్తున్నామని ఆగస్టు 2వ తేదీన సందల్ మాలీ కార్యక్రమంతో గంధ మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు. ప్రతియేటా గంధ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి హిందూ, ముస్లిం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనవాయితీ అని అన్నారు. దాంతో దర్గా కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అధ్యక్షులు మన్సూర్ సికిందర్, మేస్త్రి ఖాదర్ భాషా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య సహాయకులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తున్న గ్రామీణ వైద్య సహాయకులకు ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్.ఎం.పి, పి.ఎం.పి అసోసియేషన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్లు రవీంద్రబాబు, వేణుగోపాల్ తెలిపారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన బుజబుజ నెల్లూరుకు చెందిన గ్రామీణ వైద్య సహాయకులు షేక్.మస్తాన్ ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి రూ.23వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మరో వైద్య సహాయకులు గుండె వ్యాధితో చికిత్స పొందుతుండడంతో భగవాన్‌ను వారు పరామర్శించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సాయం అందిస్తున్న వీరికి ప్రభుత్వము ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో తగిన ఆర్థిక చేయూత అందించాల్సి ఉందని వారు ఇరువురు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు కార్యక్రమంలో గ్రామీణ వైద్య సహాయకులు రోజా, రాణి, రాజేశ్వరి, గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

కంచి పరమేశ్వరరెడ్డికి ఆహ్వానం

ప్రజాశక్తి-ఉత్తుకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగరంలోని టౌన్‌హాల్లో నిర్వహించే విద్యా వైజ్ఞానిక జిల్లా మహాసభలకు సాంఘిక చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డిని కలిసి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏపిటిఎఫ్ ప్రారంభించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 10వ తేదీన నెల్లూరు జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నట్లు, ఈ సభలకు జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యావంతులు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వెంగయ్య, సురేష్, బందారు వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, రమణారెడ్డి, రామిరెడ్డి, శివకుమార్ రెడ్డి, భాజార్రెడ్డి జయరామయ్య, మహేష్, రమేష్, తదితరులు హాజరయ్యారు.

పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి : కావలి సంయుక్త సేవాసంస్థ ద్వారా ఆదివారం పలుచోట్ల పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కావలి పట్టణం నివాసులు మొగిలిశెట్టి మురళీ విహార్ పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ సరస్వతి కావలి పట్టణం రాజీవ్ నగర్లో సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు చికెన్ బిర్యానీ పెట్టారు. అలాగే గోటే.చంద్రశేఖర్ 16వ వర్ధంతి సందర్భంగా వారి కావలి పట్టణం నివాసులు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న వారి అబ్బాయి, బావ వాకాటి.శ్రీదేవి – మహేంద్ర బుడంగుంట కాలనీలో 100మంది పేదలకు అన్నదానం చేశారు. మరో గుప్తదాత కావలి పట్టణ నివాసులు అడ్డశేట్ మంగళగిరి బాబు జన్మదిన సందర్భంగా తుఫాన్ నగర్, జంగాల కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వినోద్ దంపతులు పాల్గొని సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ మంగళగిరి బాబు జన్మదిన సందర్భంగా, మొగిలిశెట్టి. మురళీవిహార్ పుట్టినరోజు సందర్భంగా, గోటే. చంద్రశేఖర్ 16వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సంస్థ ద్వారా పేదలకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

3కె రన్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కప్పరాల తిప్ప గ్రామ ఏకలవ్య కాలనీ వరకు ఆగస్టు 4న జరిగే 3కె రన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిట్రగుంట వార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సజ్జన్ రాజు, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బిట్రగుంట బ్రోకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం బిట్రగుంట రైల్వే డాక్టర్ ఏర్పాటు చేసిన ట్రీట్ కార్యక్రమంలో బిట్రగుంట వార్కర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంత ఉద్యోగులు, క్రీడాకారులు, ఆర్మీ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సజ్జన్ రాజ్, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే హాస్పటల్ డాక్టర్ అనివార్య కారణాల వల్ల ట్రీట్ కార్యక్రమంలో పాల్గొనలేదని, ఈ సందర్భంగా వార్కర్ అసోసియేషన్ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, మన్యం శ్రీనివాసులు, జిలాని, మురళీ, మనోహర్ నాయుడు, సామ్ సుధాకర్, శేఖర్, రవి గన్, వార్కర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ కోర్సులు నిలుపుదల

ప్రజాశక్తి-ఉత్తుకూరు అర్బన్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ, పిజి కోర్సులు 2024-2025 విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు నిలుపుదల చేస్తున్నట్లు సమాచారం విడుదల చేశారని రాష్ట్ర అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఉద్యోగ సంఘం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించాలని విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వంలో 'మీ' సేవలందేనా..!

- నిలిచిన 1బి అడంగల్ సేవలు
- సేవలందక అయోమయంలో రైతులు

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రజాసేవలో ప్రధాన భూమిక పోషించిన మీసేవా కేంద్రాలు దయనీయంగా మారాయి. పలురకాల ధ్రువీకరణ పత్రాలు, బిల్లుల చెల్లింపులు వంటి మరెన్నో సేవలను ప్రజలు మీ సేవాకేంద్రాల ద్వారా పొందేవారు. గత ప్రభుత్వం వీటిని తొలిగించి సేవలను నిలిపివేసింది. రైతులు, విద్యార్థులు, యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం కరెంట్ బిల్లులు చెల్లింపులు వంటి పలు రకాల సేవలు పొందేందుకు మీసేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడ్డాయి.

కేంద్రాలలో నిర్వాహకులు ఉదయం 8గంటలు నుండి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేవారు. నిత్యం వందలాది మంది ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వ సేవలను పొందేవారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీసేవ కేంద్రాలను రద్దు చేసి గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని నిర్ణయం తీసుకుంది. సచివాలయం ద్వారా ఆన్‌లైన్ సేవలు అందించే ప్రక్రియలో జాప్యం జరిగింది. అనంతరం మీసేవ కేంద్రాలు కొనసాగుతూ వచ్చాయి. మీసేవ కేంద్రాల ద్వారా 1బి, అడంగల్ పంపిణీని ప్రభుత్వం నిలిపి వేసింది. వీటిని కూటమి ప్రభుత్వం మళ్లీ పునరిద్ధరిస్తుందా.. లేదా.. అనేది సందిగ్ధంగా మారింది. టిడిపి ప్రభుత్వ హయాంలో మండలంలో 6 మీసేవా కేంద్రాలు ఉండగా ప్రజలు సద్వినియోగం చేసుకోగా అవి మూతపడ్డాయి. వీరు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవలందించే వారు.

రైతులకు కీలకం..

బ్యాంకుల్లో పంట రుణం తీసుకోవాలన్నా, సరిదిద్దుకోవాలన్నా, 1బి అడంగల్ రైతులకు ఎంతో కీలకం. సచివాలయాల్లో సర్వర్ సమస్య ఉన్నచో రైతులు అవస్థలు పడాల్సి వస్తుంది. అవసరమైన సేవలను మీసేవా కేంద్రాల్లో నిలిపి వేయడంతో రైతులు సచివాలయానికి వెళ్లేలా ప్రభుత్వం చేసింది. దాంతో మీసేవా కేంద్రాలు కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయి.

రైతులకు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా అవసరమైన అడంగల్ 1బి కాపీలే. ప్రతి ఎడాది బ్యాంకుల్లో పంట రుణాలకు, రాయితీ విత్తనాల మంజూరు, భూముల రిజిస్ట్రేషన్‌కు తప్పనిసరి. ఇవి మీ సేవా కార్యకలాపాల్లో 90శాతం ఉన్నాయి. కీలకమైన ఆధార్, మీ భూమి పోర్టల్, బియ్యం కార్డు, ఓటర్ కార్డు, విద్యుత్ బిల్లులు, వంటి సేవలను సచివాలయాలకు మళ్లించారు. ప్రస్తుతం అడంగల్, 1బి సేవలు నిలిచిపోయాయి.

కాంగ్రెస్‌కు 'చింతాల' రాజీనామా

ప్రజాశక్తి-కావలి : కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, కలికి యానాది రెడ్డికి ప్రియశిష్యుడు, గత 46 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రముఖ క్రిమినల్ లాయర్ చింతాల వెంకట్రావు ఆదివారం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పదవికి, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో తన భవిష్యత్ కార్యక్రమాలను తెలియజేస్తానన్నారు.

30, 31 తేదీల్లో

వ్య.కా.సం. శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న టి.మాల్యాద్రి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి శిక్షణా తరగతులు 30, 31 తేదీలలో కావలి పట్టణంలోని వేలగా శివరామ సుబ్బయ్య భవన్ (సి.పి.ఎం. కార్యాలయం)లో జరుగుతాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి తెలిపారు. ఆదివారం ఆయన సి.పి.ఎం. కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల్లో వ్యకాసం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్యలు ఉపాధ్యాయులుగా పాల్గొని, శిక్షణ ఇస్తారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వాలు ఏర్పడ్డాక వ్యవసాయ కార్మికుల పరిస్థితులు అధ్వానంగా తయారయ్యాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.2.50లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉండగా, కేంద్ర బడ్జెట్లో కేవలం రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య, మధ్య తరగతుల రైతులను వారి పొలాల నుండి దూరం చేసి, పేదలకు, రైతులకు భూములు లేకుండా చేసి, వాటిని పెట్టుబడీదారులైన అంబానీ, అదానీలకు కారు చౌకగా కట్టబెట్టేస్తున్నారని ఆరోపించారు. పేదలకు భూపంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేవలం గ్రామాలలోనే గాకుండా, పట్టణాలలో కూడా అమలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ఈ శిక్షణా తరగతుల్లో చర్చిస్తామని తెలిపారు. కావున జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్లు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, ఎన్ని పనులున్నా, సర్దుబాటు చేసుకుని ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొని, జయప్రదం చేయాలని తాళ్లూరు మాల్యాద్రి పిలుపునిచ్చారు.

పొలాల్లో విద్యుత్ స్థంభాలు

- సమాచారం లేకుండా వేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-మర్రిపాడు

పొల్లాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంభాలు

మండలంలోని రాజుపాలెం గ్రామంలోని సన్న, చిన్నకారు రైతుల పట్టా భూముల్లో 11కెవి విద్యుత్ స్థంభాలను పొలం మధ్యలో రైతుల అనుమతి లేకుండా నిర్మాణాలు చేయగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు చెరువు పారుదల కింద ఉండే ఎకరం, అర ఎకరం భూమిలోవరి పంట పండించుకొని కుటుంబ పోషణ జరుపుకునే వాళ్ళమని, విద్యుత్ స్థంభాలు నిర్మాణం చేపట్టడం వల్ల వ్యవసాయానికి ఆటంకంగా ఉందని కనీస సమాచారం లేకుండా కాంట్రాక్టర్లు ఎలా పనులు చేపడతారని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సంబంధిత అధికారులు స్పందించి భూముల్లో ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని కోరారు.

వివరాలు సేకరిస్తున్న విఆర్ఓ వెంకటరమణ

స్థలం ఆక్రమణపై విఆర్ఓ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

దాసరపల్లిలో తన ఇంటి స్థలాన్ని ఇతరులు కబ్జా చేశారని ఓ వ్యక్తి తహశీల్దార్‌కు ఫిర్యాదుపై విఆర్ఓ వెంకటరమణ స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం విఆర్ఓ స్థానికులు తహశీల్దార్ ఫిర్యాదు మేరకు లేఅవుట్‌లను పరిశీలించి ప్లాట్లు ఆక్రమణ రోడ్లు, భవిష్యత్తులో ఇతర అవసరాల కోసం ఏర్పాటు చేసిన పబ్లిక్ స్థలాన్ని కూడా ఆక్రమించి హద్దులు ఏర్పాటు చేశారని స్థానికులు ఆరోపణ పరిశీలించి లబ్దిదారులచే పూర్తి వివరాలను సేకరించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు వారి కేటాయించిన ప్లాట్లను చూపుతామన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీకి చెందిన వేణు, ప్రీతి మనవరాలు ప్రియా పుట్టినరోజు సందర్భంగా భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదివారం భోజనాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా పాల్గొని మాట్లాడుతూ వేణు కుటుంబ సభ్యులు వారింట్లో జరిగే కార్యక్రమాన్ని ఆదరణ కేంద్రంలో అనాథలతో కలిసి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని, వారు ప్రతి సంవత్సరం ఆదరణ కేంద్రంలో జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వేణు కుటుంబ సభ్యులు, ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి, భవాని ఆదరణ కేంద్రంలోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాత కల్వర్ట్ స్థానంలోనే నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు

మాట్లాడుతున్న నాయకులు

పడుగుపాడు మినీ బైపాస్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ముదివర్తి సదరన్ ఛానల్‌ను పాత రోడ్డుకు నేరుగా నిర్మాణం జరగకుండా ఒక పక్కన కల్వర్ట్ నిర్మాణం చేపట్టడంతో స్థానిక రైతులు, నాయకులు అభ్యంతరాన్ని తెలిపారు. నిర్మాణాన్ని రైల్వే బ్రిడ్జికి నేరుగానే కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని అధికారులను స్థానికులు అడ్డుకొన్నారు. సదరన్ కాలువ వేడల్పు ప్రకారం బెండు కాకుండా నేరుగా నిర్మిస్తే నేరుగా నీరు సరఫరాకు అంతరాయం కలగకుండా సాగునీరు రైతులకు అందించే విధంగా ఉంటుందని పడుగుపాడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. రైల్వే బ్రిడ్జికి పడమర వైపు ఉన్న గ్రామాలు ముంపునకు గురవుతోందని టిడిపి దారపనేని శ్రీనివాసులు నాయుడు అన్నారు. వంకరగా కల్వర్ట్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణం అయితే ప్రమాదం పొంచి ఉందన్నారు. అవసరం అయితే కోర్టును కూడా ఆశ్రయిస్తామని జెట్టి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలకు నష్టపరిచే బ్రిడ్జిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై పరిశీలించడానికి హైవే రోడ్డు డిఇ అనిల్‌కుమార్ రెడ్డి నిర్మాణం పనులు వద్దకు చేరుకొని పరిశీలించారు. రైతుల అభిప్రాయాలను విన్నారు. తాత్కాలికంగా సదరన్ కాలువ కల్వర్ట్ నిర్మాణం ఆగి ఉంది. రోడ్డు ఇంజనీర్లు ప్రకారం కలవర్ట్ నిర్మాణంతో 3వేల ఎకరాలు దిగువ రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని మాజీ నీటి సంఘం అధ్యక్షులు గుత్తికొండ వెంకయ్య అన్నారు. పై నుండి ప్రవహించే నీరు సంపూర్ణగా ఈ కాలువలో జరగడానికి కష్టంగా ఉంటుందన్నారు. ఇరిగేషన్ శాఖ, రోడ్లు శాఖ ఇంజనీర్లు ఇరువురు పరిలించి కల్వర్ట్ నిర్మాణం రైతులు అభిప్రాయాలు మేరకు జరగాలన్నారు. ఆర్అండ్‌బి డిఇ మాట్లాడుతూ నీటి నిల్వ కుండా చర్యలు చేపడతామని, దానికి చెందిన జమ్మిపాలెం రోడ్డు కల్వర్టుకు రైల్వే బ్రిడ్జికి మధ్యలో కాలువను సదును చేసి ఇరువైపులా వాల్ లాంటిది నిర్మించి ఎక్కువ నీరు వచ్చినప్పుడు ఇబ్బంది కలగకుండా రెండు కల్వర్టులకు కలుపుతామన్నారు. ఏదేమైనా ప్రభుత్వం నుండి క్రమబద్ధీకరణ అనుమతులు రావాలని రైతులు పట్టుబట్టారు. ఆలస్యమైనా పర్వాలేదు కానీ ఇక్కడ ఉన్న పాత కల్వర్టుకు ఎదురుగా వచ్చే విధంగా నిర్మాణం జరగాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు విన్నకోట రాఖీ, గొట్టి గుండాల మహేష్ రెడ్డి, మైనార్టీనేత ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

కావలి జవహర్ భారతి కళాశాలలో చదివి, అక్కడే లెక్చరర్‌గా పని చేసి, ఈ రోజు ఎం.ఎల్.ఎగా, ఒక ప్రజాప్రతినిధిగా, ముఖ్య అతిథిగా తానే పాల్గొనే అవకాశం వచ్చినందుకు తనకు మనసు పులకరిస్తోందని" ఎంఎల్ఎ కావ్యక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జె.బి. కళాశాల ఆవరణంలో జె.బి.కళాశాల స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.భాస్కరరావు తల్లిదండ్రులు "పులివర్తి రామమోహన్ నాయుడు, వెంకట సుబ్బమ్మల" జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న కావలి టౌన్ టెన్నిస్ టోర్నమెంట్‌ను క్రిష్ణారెడ్డి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జవహర్ భారతిలో చదువుకుని, పలువురు విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకుని, ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎను ఆయన గురువు మన్నెపల్లి వెంకటేశ్వర్లు, విశ్వోదయ రెక్టర్ డి.వినయ్‌కుమార్ రెడ్డిలు శాలువాలు కప్పి, పూల బొకేలిచ్చి, ఘనంగా సత్కరించారు. సభకు రెక్టార్ డి.వినయ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు జ్యోతి బాబురావు, మన్నవ రవిచంద్ర, ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.రాజ్‌కుమార్ చౌదరి, అక్కిలిగుంట సూర్య ప్రకాశరావు, జనసేన నాయకులు ఎం.వి. సిద్ధు, కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మన్నెపల్లి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ సెక్రటరీ ఆర్.మాల్యాద్రి, పి.ఇ.డి. డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, పి.జి.కళాశాల పి.డి. చేవూరు మణికంత, స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.భాస్కరరావు, టెన్నిస్ క్రీడాకారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ పిచ్చమ్మ మృతి

ప్రజాశక్తి-కొండాపురం

మండలం లోని సాయిపేట పంచాయతీ 8వ వార్డు మెంబర్ మార్నినీ పిచ్చమ్మ (74) ఆదివారం అనారోగ్య రీత్యా మృతి చెందింది. గత కొంతకాలం ఆరోగ్యంగా ఉన్న ఆమె శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. పిచ్చమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఈ మేరకు వివిధ పార్టీ నాయకులు ఆమె మృతదేహానికి నివాళు లర్పించి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వికలాంగులపై వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-కావలి

తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ హోదాలో ఉన్న అధికారిణి స్మిత సబర్వాల్ వికలాంగుల మనోభావాలు దెబ్బతినేలా "దివ్యాంగులకు సామర్థ్యం లేదు" అని అనడం సిగ్గుచేటని టిడిపి దివ్యాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు అన్నారు. ఆదివారం ఆయన కావలిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఐఎఎస్ చదువుకున్న అధికారిణి వికలాంగులపై మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు మండవ వెంకట్రావు, శ్రీనివాస శైలేష్, సి. హెచ్.వెంకటేశ్వర్లు, అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గోపి,సెట్టిపల్లి రామయ్య, అనువారు పాల్గొన్నారు.

నరసాలమ్మకు గ్రామ పొంగళ్లు

ప్రజాశక్తి-సంగం

మండలం చెన్నవరపాడు గ్రామంలోని శ్రీ నరసాలమ్మ తల్లి అమ్మవారి పొంగళ్ల మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో నుండి తప్పెట్ల తాళాలతో భక్తులు పొంగళ్లతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారిని పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగళ్ళు పెట్టుకున్నారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

'జెబి'లో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కావలి

కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో 1987 సంవత్సరం డిగ్రీ పూర్తి చేసుకున్న బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక బృందా గ్రాండ్ హోటల్‌లో ఆత్మీయ సత్కార సమ్మేళనం నిర్వహించారు. అదే బ్యాచ్‌కు చెందిన కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకటక్రిష్ణా రెడ్డి ఈ సమ్మేళనానికి తన సతీమణి సునీతతో సహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన బ్యాచ్‌మేట్ అందరూ తమ క్లాస్‌మేట్ ఎం.ఎల్.ఎ.గా 30వేలకు పైచిలుకు మెజారిటీ ఓట్లతో గెలుపొందడం, తమకు కూడా, స్నేహితుడికి ఓటు వేసుకునే అవకాశం కలిగినందుకు క్రిష్ణారెడ్డికి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఘనంగా వారి దంపతులిద్దరినీ శాలువాలు కప్పి, పూలమాలేలేసి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ. స్పందిస్తూ, తన స్నేహితులతో కలిసి ఇలా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదే రోజున మనం చదివిన జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో " టెన్నిస్ టోర్నమెంట్స్ "ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నానని, ఈ సందర్భంగా తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ బ్యాచ్ స్నేహితులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. తన చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి చేష్టలు, పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. తాను డిగ్రీ పూర్తి చేసి, అక్కడే విద్యార్థులకు పాఠాలు చెప్పే అధ్యాపకుడిగా కొంత కాలం అధ్యాపకుడిగా కూడా పనిచేశానన్నారు. వ్యాపారాలు చేయాలనే ఉద్దేశంతో అధ్యాపక వృత్తి వదిలి వ్యాపారరంగంలో అడుగు పెట్టానని తెలిపారు. తాను డబ్బులు సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి రాలేదని, తన ప్రాంతంలో, ప్రజలకు అంతో.. ఇంతో.. సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తన స్నేహితులందరినీ పేరుపేరునా పలుకరించారు. కార్యక్రమంలో 1987వ బ్యాచ్ విద్యార్థులు హనుమంతరావు, మధు, వేమా రమేష్, చక్కా సూరి, నబీ సాహెబ్, అనిల్, మహమ్మద్ అలీం, బిట్రగుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి

అందరూ మొక్కలు నాటాలని మండలంలోని సర్వాయిపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ తోట.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో "శిక్షా సప్తాహ్" వారోత్సవాలలో భాగంగా ఆదివారం 6వ రోజున 'ఎకో క్లబ్ డే'ను విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ మొక్కలు నాటి విజయవంతంగా నిర్వహించారు.

సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

ప్రజాశక్తి-బిట్రగుంట

ఆందోళన చేపడుతున్న రైతులు

బోగోలులోని చెంచులక్ష్మీ పురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆదివారం ప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా బోగోలు మండలంలోని రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలో గతవారం రోజులు నుండి వేళాపాళా లేకుండా కరెంటులో కోతలు విధిస్తున్నారని, విద్యుత్ కోతల కారణంగా తాము సాగు చేస్తున్న వేరుశనగ పంట నీరు లేక ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గృహ, వ్యాపార వినియోగదారులు కూడా విద్యుత్ కోతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ కోతలను లేకుండా చూడాలని రైతులు ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

నిరుపయోగంగా మార్కెట్..

- అసాంఘిక కార్యక్రమాలకు నిలయం
- చెత్తాచెదారంతో నిండిన మార్కెట్

రద్దీగా ఉన్న రోడ్డు ప్రాంతం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంతో ఘనచరిత్ర కలిగిన ఉదయగిరి కూరగాయల మార్కెట్ నేడు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా దర్శనమిస్తోంది. 50యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ మార్కెట్ వేలంపాటలు నిర్వహించి వ్యాపారస్తులకు పంచాయతీ అధికారులు ఇచ్చేవారు. ఇక్కడ కూరగాయలు, ఆకుకూరలు, చికెన్, మటన్, చేపలు విక్రయించే అన్ని అంగళ్లు ఒకే సముదాయంలో ఉండేలా మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. దాంతో వినియోగదారులకు ఎంతో సౌలభ్యంగా నిత్యం కళకళలాడుతూ ఉండేది. ప్రతియేటా పంచాయతీ అధికారులు వేలంపాటి నిర్వహించి వ్యాపారస్తులకు అంగళ్లు స్వాధీన పరిచే వారు. ఈ ఏడాది వేలం పాటలు నిర్వహించి వ్యాపార స్తులకు దుకాణాలు స్వాధీనపరిచారు. ఇటీవల వ్యాపారస్తులు పోటీపడి మెయిన్ బజార్లో తోపుడు బండ్లు అంగళ్లు పెట్టడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడమే కాక మార్కెట్ కళ తప్పిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ సముదాయంలో అన్ని రకాల కూరగాయలు చేపలు చికెన్ మటన్ వ్యాపారులు ఉండేలా చూడాలని పంచాయతీ ఆదాయానికి గండి పడకుండా వాహనాలు రద్దీ తగ్గించి జరగబోవు ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.S.NO.1862 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

AND

Sri Ashok Paddala, S/o. Sri Vemaiah, aged about 33 years, Occ: NDT Testing, Esteem APV Inspection Services, R/o. Ramnagar, Podalakur, SPSR Nellore- 524345 ..Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,80,773.1SPs. (Rupees One Lakh Eighty Thousand Seven Hundred Seventy Three and Fifteen Paise only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to **08-08-2024** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
HNo.16-1|-16/T/S,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036